ChimataMusic.com
Patha Patala Parnasala

# కంచికి పోతావా కృష్ణమ్మా.. ఆ కంచి వార్తలేమి కృష్ణమ్మా

చిత్రం: శుభోదయం (1980)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

కంచికి పోతావా కృష్ణమ్మా.. ఆ ఆ ఆ.. ఆ కంచి వార్తలేమి కృష్ణమ్మా

కంచికి పోతావా కృష్ణమ్మా.. ఆ కంచి వార్తలేమి కృష్ణమ్మా

కంచిలో ఉన్నది బొమ్మా.. అది బొమ్మ కాదు ముద్దుగుమ్మ

కంచికి పోతావా కృష్ణమ్మా.. ఆ కంచి వార్తలేమి కృష్ణమ్మా

ChimataMusic.com

కంచిలో ఉన్నది బొమ్మా.. అది బొమ్మ కాదు ముద్దుగుమ్మ

Patha Patala Parnasala

కంచికి పోతావా కృష్ణమ్మా.. ఆ ఆ ఆ.. ఆ

చరణం 1:

ఊ..ఉఉఉ ఊ.. ఆ ఆ ఆ ఆ హ హా

త్యాగరాయకీర్తనల్లే ఉన్నాదీ బొమ్మ.. రాగమేదో తీసినట్టు ఉందమ్మా

ఉ ఊ ఊ

త్యాగరాయకీర్తనల్లే ఉన్నాదీ బొమ్మ.. రాగమేదో తీసినట్టు ఉందమ్మా

ముసిముసి నవ్వులు పూసిందీకొమ్మ.. మువ్వగోపాలా.. మువ్వగోపాలా..

మువ్వగోపాలా అన్నట్టుందమ్మా

అడుగుల సవ్వడి కావమ్మా అవి ఎడదలో సందళ్ళు లేవమ్మా

అడుగుల సవ్వడి కావమ్మా అవి ఎడదలో సందళ్ళు లేవమ్మా

కంచికి పోతావా కృష్ణమ్మా.. ఆ కంచి వార్తలేమి కృష్ణమ్మా

కంచిలో ఉన్నది బొమ్మా.. అది బొమ్మ కాదు ముద్దుగుమ్మ

కంచికి పోతావా కృష్ణమ్మా.. ఆ ఆ ఆ.. ఆ

<u>చరణం 2:</u>

రాసలీల సాగినాక రాధ నీవేనమ్మా.. రాతిరేళకంత నిదుర రాదమ్మా

రాసలీల సాగినాక రాధ నీవేనమ్మా.. రాతిరేళకంత నిదుర రాదమ్మా

ముసిరిన చీకటి ముంగిట వేచిందీ కొమ్మ.. ముద్దుమురిపాలా..

మువ్వగోపాలా.. నీవురావేలా అన్నట్టుందమ్మా

మనసు దోచుకున్న ఓయమ్మా.. నీ మనసు దాచుకోకు బుల్లెమ్మా

మనసు దోచుకున్న ఓయమ్మా.. నీ మనసు దాచుకోకు బుల్లెమ్మా

ChimataMusic.com
Patha Patala Parnasala

కంచికిపోతావా కృష్ణమ్మా..

ముద్దుమురిపాలా..

ఆ కంచివార్తలేమి కృష్ణమ్మా

మువ్వగోపాలా..

కంచిలో ఉన్నది బొమ్మా.. అది బొమ్మ కాదు ముద్దుగుమ్మ

నీవు రావేలా..